e ESHAGNA
ఛానల్‌కి సంబంధించిన Pvt Ltd ( Broadcasting ), MSME , Trademark , Food License (Fssai) , ISI License , RNI , Trust (12A-80G), రిజిస్ట్రేషన్ చేయబడును
RTMP సర్వర్ KEY, E పేపర్ వెబ్సైట్, న్యూస్ వెబ్సైట్ చేయబడును.

Registered No : APTEL/25/A1201

# గాయత్రి వార్తలు

జాతీయ తెలుగు దిన పత్రిక


విలేకరులు కావలెను
గాయత్రి వార్తలు జాతీయ తెలుగు దినపత్రికలో ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలోని అన్ని నియోజకవర్గ, మండల కేంద్రాలలో పనిచేయుటకు ఆసక్తి గల విలేకరులు కావలెను. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
యం. నాగేశ్వర రావు
ఎడిటర్ గాయత్రి వార్తలు
సెల్ : 73860 45673

PUBLISHED FROM : DELHI - MAHARASHTRA - ANDHRA PRADESH - TELANGANA - KARNATAKA - TAMILANADU - GOA - LOCKNOW - EDITOR : M. NAGESWARARAO

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్ సోమవారం 29-9-2025 సంపుటి : 1 సంచిక :106 ఎడిటర్ : యం నాగేశ్వరరావు పేజీలు : 4 వెల రు : 2/-

# అరకు కాఫీకి అంతర్జాతీయ గుర్తింపు


## అభినందనలు చెబుతూ సీఎం చంద్రబాబు ట్వీట్



అరకు కాఫీకి అంతర్జాతీయ గుర్తింపు రావడం పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఇవాళ ఒక ట్వీట్ చేశారు. ఫైనాన్షియల్ ట్రాన్స్ఫర్మేషన్ విభాగంలో ఛేంజ్ మేకర్ ఆఫ్ ద ఇయర్ – 2025 అవార్డును అరకు కాఫీ దక్కించుకోవడం సంతోషంగా ఉందన్నారు. అరకు కాఫీ తోటల సాగులో గిరిజన రైతులు అవిశ్రాం తంగా అంకితభావంతో కృషి చేశారని పేర్కొన్నారు. అరకు కాఫీ తోటల సాగులో గిరిజన రైతులు స్థిరమైన ఆదాయాలను పొందుతూ ప్రపంచ స్థాయి గుర్తింపును సాధిం చారని ఆనందం వ్యక్తం చేశారు. అద్భుతమైన విజయాన్ని దక్కించు కున్న గిరిజన కో–ఆపరేటివ్ కార్పొరే షనుకు అభినందనలు తెలిపారు. అదే విధంగా వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు కూడా హర్షం వ్యక్తంచేశారు. జీసీసీ చేస్తున్న కృషి గిరిజనుల అభివృద్ధికి కొత్త దారులను చూపిస్తోందని ఆయన అభినందనలు తెలిపారు. అరకు వ్యాలీ కాఫీ మరో ఘనత సాధించిందని పేర్కొన్నారు. 'ఛేంజ్‌మేకర్ ఆఫ్ ది ఇయర్' అవార్డు లభించడం శుభపరిణామం అని చెప్పారు. ఫైనాన్షియల్ ట్రాన్స్ఫర్మేషన్ విభాగంలో ఇది దక్కిందని పేర్కొన్నారు. గిరిజన రైతుల కృషితో బలమైన సామాజిక స్థానం సాధ్యమైందన్నారు.

# నా హృదయం ముక్కలైంది

## తొక్కిసలాట ఘటనపై విజయ్ ట్వీట్



కరూర్ నిన్న సాయంత్రం టీవీకే పారీ నిర్వహించిన కార్నర్ మీటింగ్ జరిగిన తొక్కిసలాటలో 39 మంది మరణించిన సంగతి తెలిసిందే. అయితే ఈ ఘటనపై పార్టీ వ్యవస్థాపకుడు,వేదికగా స్పందించారు. ఈ ఘటనను చూసి తన నటుడు విజయ్ ఎక్స్ టనరు.రే హృదయం ముక్కలైందని, భరించలేని బాధ, దుఃఖంలో ఉన్నానని వెల్లడించారు. తన బాధను పదాల్లో వర్ణించలేనని పేర్కొన్నారు.



# అగ్రరాజ్యం సఖ్యతతో ఉండాలి.. ఆంక్షలతో కాదు

ప్రజాస్వామ్య పరిపాలనలో ఆంక్షలు సరికాదని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు అన్నారు. విశాఖపట్నంలో వైవీ సత్యనారాయణ రాసిన 'బిజినెస్ ఎథిక్' పుస్తకావిష్కరణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా అమెరికా విధిస్తున్న ఆంక్షలపై వెంకయ్యనాయుడు స్పందించారు. "అగ్రరాజ్యం సఖ్యతతో ఉండాలి కానీ.. ఆంక్షలతో కాదు. ప్రధాని మోదీ అనుసరిస్తున్న తీరుతో మనపై అమెరికా ఆంక్షల ప్రభావం చూపలేదు. స్వదేశీ వస్తు నియమాన్ని ప్రోత్సహించాలి.. పాటించాలి. ఇప్పటితరం పిల్లలకు

# త్వరలో ఎల్పీజీ పోర్టబులిటీ!

### – తద్వారా గ్యాస్ కస్టమర్లు నచ్చిన డీలర్ కు మారొచ్చు
### – అభిప్రాయాల స్వీకరణకు పీఎన్జీఆర్బీ నోటీసు



వినియోగదారులకు పెట్రోలియం, సహజ వాయువు నియంత్రణ బోర్డు శుభవార్త చెప్పింది. ఎల్పీజీ డీలర్లతో కస్టమర్లకు ఇబ్బందులు తొలగించేందుకు కసరత్తు చేస్తోంది. నచ్చని మొబైల్ నెట్ వర్క్ నుంచి ఇతర నెట్ వర్క్ కు పోర్టబుల్ అయినట్లుగానే ఇకపై గ్యాస్ వినియోగదా రులు తమ ప్రస్తుత కనెక్షన్ ను మార్చుకుం డానే తమ సరఫరాదారుని మార్చుకోవచ్చు. దీని కోసం ఎల్పీజీ పోర్టబులిటీని అందుబా టులోకి తీసుకురాబోతున్నారు. ఈ మేరకు ఈ ప్రతిపాదనపై అభిప్రాయాలు స్వీకరిం చేందుకు పెట్రోలియం, నేచురల్ గ్యాస్ రెగ్యులేటరీ బోర్డు నోటీసు విడుదల చేసింది. పీఎన్జీఆర్బీ తెలిపిన ప్రకారం స్థానిక డిస్ట్రిబ్యూటర్కు సాంకేతిక లేదా నిర్వహణ సమస్యలు ఉన్నప్పుడు విని యోగదారులకు ప్రత్యామ్నాయాలు లేక ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యకు పరిష్కారంగా ఎల్పీజీ ఇంటరాపరబిలిటీ ఫ్రేమ్వర్క్ ను తీసుకొచ్చే ప్రయత్నం జరు గుతోందని తెలిపింది. ఈ విధానం అందు బాటులోకి వస్తే వినియోగదారులకు మరిన్ని ఎంపికలు, మెరుగైన సేవలను అందుబాటులోకి రానున్నాయి.

# పేద గుండెకు భరోసా

## ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్టు ద్వారా గుండె చికిత్సలే అధికం

**15 నెలల్లో రూ.1,003 కోట్లు ఖర్చు చేసిన కూటమి ప్రభుత్వం**
**1.41 లక్షల మందికి గుండె వైద్య సేవలు**
**మరో 3,402 మందికి 'గోల్డెన్ అవర్' చికిత్స**
**రేపు ప్రపంచ హృద్రోగ దినోత్సవం**

కూటమి ప్రభుత్వంలో పేద గుండెకు భరోసా లభిస్తోంది. అధికారంలోకి వచ్చిన 15 నెలల్లోనే గుండె చికిత్సల కోసం ప్రభుత్వం పెట్టిన ఖర్చే దీనికి నిదర్శ నంగా నిలుస్తోంది. ఆరోగ్య సంరక్షణ, ముందస్తు రోగ నిర్ధారణ పరీక్షల ద్వారా ప్రజలను ప్రభుత్వం అప్రమత్తం చేస్తూనే ఉంది.



15 నెలల్లో రూ.1,003 కోట్లు ఖర్చు చేసిన కూటమి ప్రభుత్వం 1.41 లక్షల మందికి గుండె వైద్య సేవలు మరో 3,402 మందికి 'గోల్డెన్ అవర్' చికిత్స రేపు ప్రపంచ హృద్రోగ దినోత్సవం గుండె చికిత్సలకే అత్యధిక వ్యయం ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్టు ద్వారా గత ఏడాది జూన్ నుంచి ఇప్పటివరకు 19,61,257 మంది చికిత్స పొందారు. వీరికి అందించిన చికిత్సల వ్యయం రూ.5,562 కోట్లు. ఇందులో హృద్రోగ సమస్యలతో చికిత్స పొందిన వారు 1,41,315 మంది. వీరికి రూ.996.20 (17.91%) కోట్లు ఖర్చు చేసింది. వీరిలో స్టంట్లు 45,986 (32.54%) మంది, బైపాస్ సర్జరీలు 9,880 (6.99%), వాల్వ్ రీప్లేస్ వేయించుకున్న వారు 3,074 (2.18%), మిగిలిన వారిలో ఇతర సమస్యలకు వైద్యం పొందారు. క్యాన్సర్ బాధితులు 69,926 మంది ఉండగా వారికి కూటమి ప్రభుత్వం రూ.965.48 (17.36%) కోట్ల విలువైన వైద్యాన్ని అందించింది. ఆ తరువాత ఆర్థో కు సంబంధించి 2,04,108 మంది చికిత్స పొందారు. వీరికి రూ.641.89 (11.54%) కోట్ల వ్యయమైంది.

### ఆలయాల అభివృద్ధికి కూటమి
# ప్రభుత్వం కట్టుబడి ఉంది



పరకామణి అంశంపై శాసనమండలిలో చర్చించామని, రానున్న రోజుల్లో పూర్తి వివరాలు వెల్లడిస్తామని దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. కృష్ణా జిల్లా తోట్లవల్లూరులో ఆదివారం ఆయన పర్యటించారు. శివాలయంలో స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. సనాతన ధర్మం పాటిస్తూ ఆలయాలను అభివృద్ధి చేసేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. తిరుమలలోని పరకామణి విషయంలో శాసనసభ స్పీకర్ సమయం ఇవ్వక పోవడం వల్ల మాట్లాడలేకపోయామన్నారు.



# మహాకవి గుర్రం జాషువా

## కొనియాడిన మంత్రి కందుల దుర్గేశ్
## విజయవాడలో జాషువా జయంతి వేడుకలు

కలాన్ని ఆయుధంగా చేసుకుని సమాజంలోని రుగ్మతలను రూపుమాపిన మహాకవి గుర్రం జాషువా అని మంత్రి కందుల దుర్గేశ్ కొనియాడారు. విజయవాడలో ఏపీ భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పద్మభూషణ్ గుర్రం జాషువా 130వ జయంతి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. జాషువా చిత్రప టానికి పూలమాల వేసి ఘన నివాళు లర్పించారు. తెలుగు సాహిత్యం కోసం కృషి చేస్తున్న డా. కనకదుర్గ ప్రసాద్ రావు, డా. పాలపర్తి శ్రీధర్, మీసాల లక్ష్మణ్, పొట్లూరి హరికృష్ణ, కె.గురు వమ్మకు గుర్రం జాషువా పేరిట ఒక్కొక్కరికి రూ.50 వేల నగదు పురస్కారాలను అందజేశారు. భాషా సాంస్కృతిక శాఖ సంచాల కులు రేగుళ్ల మల్లిఖార్జున రావు రచించిన విశ్వనరుడు పుస్తకాన్ని,కళా రత్న డా. పాలపర్తి శ్రీధర్ రచించిన ముక్తామణి పద్యశతకం పుస్తకం, డిసెంబర్ 27, 28 తేదీల్లో జరిగే ప్రపంచ తెలుగు కవుల మహాసభల పోస్టర్ ను మంత్రి దుర్గేశ్ ఆవిష్కరించారు. మహోన్నత వ్యక్తి జాషువా ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేశ్ మాట్లాడుతూ తెలుగు సాహిత్యాన్ని తన పాండిత్యంతో పరవశింపజేసిన మహోన్నత వ్యక్తి గుర్రం జాషువా అని కొనియాడారు. భావితరాలకు జాషువా గొప్పతనాన్ని తెలపాల్సిన అవసరాన్ని వివరించారు.

# తగ్గనున్న విద్యుత్ చార్జీలు

### ట్రూ అప్ చార్జీలు అదనంగా వసూలు
### వినియోగదారులకు వెనక్కి ఇవ్వనున్న విద్యుత్ శాఖ
### యూనిట్ కు 13 పైసలు తగ్గే అవకాశం



ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. గత ప్రభుత్వం ప్రజలపై మోపిన విద్యుత్ చార్జీల భారాన్ని తగ్గించను న్నట్లు ప్రకటించింది. గత వైసీపీ ప్రభుత్వం ట్రూ అప్ చార్జీల పేరుతో ప్రజల నుంచి వసూలు చేసిన రూ.923.55 కోట్లను మిన హాయించను తెలిపింది.దీనివల్ల ఈ ఏడాది నవంబర్ నుంచి వచ్చే ఏడాది అక్టోబర్ వరకుఏడాది పాటు ప్రజలకు విద్యుత్ బిల్లుల నుంచి ఉపశమనం కలగనుంది. ఈ మేరకు ఏపీఈఆర్సీ ఉత్తర్వులు జారీ చేసింది. ట్రూ అప్ చార్జీల ప్లేసులో ట్రూ డౌన్ చార్జీలను పరిచయం చేస్తామని విద్యుత్ శాఖ అధికారులు పేర్కొన్నారు. 2024-25 ఫైనాన్షియల్ ఇయర్ కు డిస్కంలు రూ.2,758.76 కోట్లకు ట్రూ అప్ చార్జీలకు దాఖలు చేయగా.. ఏపీఈఆర్సీ రూ.1863.64 కోట్లకు ఆమోదం తెలిపింది. డిస్కంలు ప్రజల నుంచి రూ.2787 కోట్లు వసూలు చేయగా.. అందులో నుంచి రూ.1863.64 కోట్లను మినహా యించి, అదనంగా వసూలు చేసిన రూ.923.55 కోట్లను తిరిగి చెల్లించాలని ఆదేశించింది. వినియోగదారులకు యూనిట్ కు 13 పైసలు చొప్పున లబ్ధి చేకూరనుంది.



# సియోల్లో మంత్రి నారాయణ బృందం

### నామీ ఐలాండ్ సీఈవో మిన్ క్యోంగో వూతో భేటీ
### అమరావతిలో సహజ సిద్ధ పర్యాటక కేంద్రం ఏర్పాటుపై చర్చ

రాష్ట్ర రాజధాని అమరావతిలో సహజ సిద్ధమైన సాంస్కృతిక, సాంప్రదాయ పర్యాటక కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకోసం అంతర్జాతీయంగా పేరు గాంచిన పర్యాటక కేంద్రం నామీ ఐలాండ్ ను సందర్శనకు ఏపీ మంత్రుల బృందం దక్షిణ కొరియా దేశంలోని సియోల్కు వెళ్లింది. ఈ సందర్భంగా నామీ ద్వీపం సీఈవో మిన్ క్యోంగో వూతో మంత్రి నారాయణ భేటీ అయ్యారు. నామీ ఐలాండ్, పర్యాటకులను ఆకట్టు కునే అంశాల గురించి ఆయనను అడిగి తెలుసుకున్నారు.

# బాలానగర్ డివిజన్ లోని పలు మండపాలలో దుర్గమాత అమ్మవారిని దర్శించుకున్న.. డా. సత్యం శ్రీరంగం

**" ఎంతో మహిమాన్వితమైన అమ్మవారిని భక్తితో సేవిస్తే కష్టాలు తొలిగిపోతాయి – టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం."**

**" దేవి కటాక్షంతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని – టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం."**

దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని బాలానగర్ డివిజన్ లోని పలు ఉత్సవ కమిటీల ఆహ్వానాల మేరకు మండపాలలో ఏర్పాటు చేసిన దుర్గమాత అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసిన టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం. ఈ సందర్భంగా నిర్వాహకులు శాలువాలతో ఘనంగా సన్మానించి, తీర్థ ప్రసాదాలు అందించారు. అనంతరం నిర్వాహకులు ఏర్పాటుచేసిన అన్నసమారాధన కార్యక్రమాన్ని సత్యం శ్రీరంగం చేతులమీదుగా ప్రారంభించి భక్తులకు అన్నప్రసాదాలు అందించడం జరిగింది. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ దసరా నవరాత్రుల సందర్భంగా ప్రజలు ఆచార సంప్రదాయాలకు అనుగుణంగా ఉత్సవాలను శ్రద్ధగా నిర్వహిస్తున్న తీరును అభినందించారు. స్థానిక యువత, కాలనీ వాసులు ఎంతో శ్రద్ధగా, భక్తి భావంతో మాత ఉత్సవాలను జరుపుకుంటున్న తీరు ప్రశంసనీయం అని పేర్కొన్నారు. సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం నెలకొనాలని, ప్రజలందరికీ ఐశ్వర్యం, ఆరోగ్యం, అభివృద్ధి కలగాలని తల్లిని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ పుష్పా రెడ్డి, శితల్ రాజ్ పురోహిత్, మహేందర్, హేమంత్, శేఖర్ గజానంద్, అనీష్ రెడ్డి, శంకర్, శామ్యూల్, రాఖీ, కృపాకర్, సరోజ, ఎడ్ల రమేష్, ఎడ్ల మనోజ్, అనిల్, భాస్కర్, ప్రశాంత్, లడ్డు, కిషోర్, రాజేష్, అనురాధ, శిరీష, మౌనిక స్థానిక నాయకులు, కాలనీ వాసులు, భక్తులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఆధ్వర్యంలో ఘనంగా విజయ దశమి ఉత్సవం..

సమాజ నిర్మాణంలో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ కీలక పాత్ర పోషిస్తుంది సౌభాగ్య నంద నాద ప్రసాద్ రావు గురుస్వామి అన్నారు. ఇందులో పాలు పంచు కుంటున్న స్వయం సేవకులకు అభినందనలు తెలిపారు. మియాపూర్ దీప్తి శ్రీనగర్ అయ్యప్ప స్వామి ఆలయం, పి జె అర్ ఎంక్లెవ్ రోడ్ లో ఏర్పాటుచేసిన విజయదశమి ఉత్సవంలో సౌభాగ్య నందనాద ప్రసాద్ రావు గురుస్వామి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆదివారం ఉదయం ఆత్మీయ వాతావరణం లో జరిగిన ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో స్వయం సేవక్ సంఘ్ సేవకులు పాల్గొన్నారు సంఘ్ కార్య శతాబ్ది ఉత్సవాలలో భాగంగా దీనిని ఏర్పాటు చేశారు పూర్తి గనవేష్( యూని ఫామ్ ) తో వచ్చిన స్వయం సేవకులతో ప్రాంగణం కలకలలాడింది ప్రజల ఐక్యత కోసం, దేశం కోసం, భరతభూమి కోసం, హిందూ ధర్మం కోసం, కుల వర్ణాలను, ఏకం చేసి ఈ దేశ ప్రజలను ఒకే గొడుగు కిందికి తీసుకువచ్చిన ఏకైక సంస్థ రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ 1925లో స్థాపించబడిన ఈ సంస్థ 100వ విజయదశమి ఉత్సవాలలో భాగంగా దీప్తి శ్రీనగర్ వాసులు మాతృమూర్తులు, కుటుంబ సభ్యులతో సహా తరలివచ్చారు. విజయదశమి స్ఫూర్తిని దీప్తి శ్రీనగర్ వాసులు కుటుంబంతో సహా పాలుపంచుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్త గా ఆర్ఎస్ఎస్ కూకట్ పల్లి జిల్లా కార్యవాహన అల్లాడి శ్రీనివాస్ విచ్చేశారు. 1925లో మొదలైన రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ 100 సంవత్సరా లుగాసమాజ నిర్మాణంలో పాలు పంచుకున్నది అని సోదాహరణంగా వివరించారు పంచ పరివర్తన ద్వారా సమాజంలో గొప్ప మార్పులు తీసుకుని రావచ్చని ఆయన సూచించారు.



# సుప్రీంకోర్టు సిజేఐ పై అనుచిత వాక్యాలు కారణమైన న్యాయవాదులపై చర్యలు తీసుకోవాలి

**– కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు బక్కెల్లి బాలకిషన్**



సుప్రీంకోర్టు సిజెఐ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన న్యాయవాదులపై చర్యలు తీసుకోవాలని కులవృక్ష వ్యతిరేక పోరాటం సంఘం కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు బక్కెల్లి బాలకిషన్ డిమాండ్ చేశారు. ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. దళితుడు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సిజెఐ గా ఉండటాన్ని జీర్ణించుకోలేని న్యాయవాదులు మురళీ మోహన్ రావు ప్రొద్దుటూరు శ్రీకాంత్ అగ్రకుల దురాహంకారంతో అనుచిత వ్యాఖ్యలు చేయుట కదలని హితువు పలికారు. దీన్ని తీవ్రంగా ఖండించారు. తక్షణమే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్సీ ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం ప్రకారం అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. బార్ కౌన్సిలింగ్ నుండి న్యాయవాదుల లైసెన్సులు రద్దు చేయాలని కోరారు. సిజెఐ జస్టిస్ గవాయిని కనకపు సింహాసనమును శునమకము కూర్చున్న వ్యక్తి అంటూ అహంకారంతో కూడిన పోస్ట్ వాట్సాప్ లో పోస్ట్ చేస్తూ దాని కింద మరొకరు దాని సమర్థిస్తూ వెనుకటికి ఊరు శునకాలు మలం తినేది వెనకటికి శుణకాలు మళ్ళీ వస్తాయి అనుకోలేదు ప్రస్తుతం ఢిల్లీలో ఒక లభ్యం అయింది అంటూ పోస్ట్ చేశారు ఢిల్లీ సుప్రీంకోర్టు సింహాసనంపై కూడా శునకం ఉన్నట్టు అహంకారపు వ్యాఖ్యలు చేశారు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి కూడా అవమానాలేనా..? అతడు దళితుడిగా పుట్టడమే నేరమా.. ? అంటూ కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు బక్కెల్లి బాలకిషన్ ప్రశ్నించారు. సామాజిక శక్తులు ప్రజాసంఘాలు ముక్తకంఠంతో ఖండించాలి అని అన్నారు.

# వికలాంగులకు చేయూత ఫంక్షన్ దార్లకు వెంటనే పెన్షన్లు పెంచాలి

**– ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు బుడిగే మహేష్**




సిద్దిపేట జిల్లా ములుగు మండల కేంద్రంలోని పెన్షన్ దారుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షుడు బుడిగే మహేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమావేశంలో పాల్గొని అనంతరం బుడిగ మహేష్ మాట్లాడుతూ వృద్ధులు వికలాంగులు వితంతువులు ఒంటరి మహిళలు మరియు చేయిత పింఛన్దారుల పెన్షన్లను తక్షణమే పెంచాలని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా మాట ఇచ్చిన ప్రకారం పెన్షన్ లు తక్షణమే పెంచాలని కొత్త పెన్షన్ల ను ఇవ్వాలి అని అన్నారు. వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలు మరియు చేయూత పింఛన్దారు లకు 2000 రూపాయల నుండి 4000 రూపాయలు 4000 రూపాయల ఉన్న వికలాంగులకు 6000 రూపాయలకు పెంచుతా నని కండరాల క్షీణిత పెన్షన్ దారులకు 15000 రూపాయలు అధికారంలోకి వచ్చిన నెలలోనే అమలు చేస్తామని హామీ ఇచ్చి 22 నెలలు గడుస్తున్న ఇచ్చిన మాట నిలబెట్టుకోకుండా మోసం చేస్తున్నారు. పెన్షన్లు సాధించుకోవడం కోసం అక్టోబర్ 6 నవంబర్ 6 వరకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకురావడం కోసం పెన్షన్ దారులు ధర్నాలకు సిద్ధం కావాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు గ్రామ పెన్షన్ దారులు భారీ ఎత్తున పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ములుగు గ్రామ ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ లోని కార్యవర్గ సభ్యులు తోడేటి రమేష్ తోడేటి మహేష్ కప్పెర మహేష్ తోడేటి నవీన్ కొల్లెల్లి చందు మరియు విహెచ్పిఎస్ జిల్లా కార్యదర్శి బేగారి పెంటయ్య విహెచ్పిఎస్ సాకలి సత్తయ్య పెన్షన్ దారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# గ్రూప్1 లో ఎంపిక అయిన పిన్నమనేని తాన్యా కు అభినందనల వెల్లువ..

పరిధిలోని ఎస్.ఆర్ .ఎస్టేట్స్ వాస్తవ్యులు పిన్నమనేని శ్రీనివాసరావు జ్యోతి ల పెద్ద కుమార్తె పిన్నమనేని తాన్యా కు తెలంగాణ రాష్ట్ర గ్రూప్ వన్ ఆఫీసర్ గా ఎంపిక అయ్యారు. ఆదివారం రోజు తాన్యా కి ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి. ఎస్. ఆర్. కె. ప్రసాద్ , మిత్రబృందం తరుపున ఎం.ఆర్. కె.చౌదరి, భాషా, దొప్పలపూడి వినోద్ చౌదరి,శ్రీను,సింహాచలం, రాజేష్,శ్రీకాంత్,చిన్న, బాలు,తదితరులు పాల్గొని హృదయ పూర్వక అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేసి , శాలువాతో సత్కరించారు .చిన్నవయస్సులో గ్రూప్ 1కు ఎంపిక అయి ప్రజలకు సేవ చేసే అవకాశం కలగడం అదృష్టం అని. రాబోయే రోజుల్లో మరిన్ని ఉన్నతమైన పదవులు చేపట్టి ప్రజల హృదయాల్లో సుస్థిర స్థానం సంపాదించు కోవాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. అలాగే ఆమె తల్లి దండ్రులు ఇచ్చిన ప్రోత్సాహంను ఈ సందర్భంగా అభినందించారు.



# దుర్గ మాత నవరాత్రి ఉత్సవల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మల్లారెడ్డి

**– చామకూర మల్లారెడ్డి మాజీ మంత్రి, మేడ్చల్ నియోజకవర్గం శాసనసభ్యులు**




దుర్గ మాత నవరాత్రి ఉత్సవల్లో భాగంగా మేడ్చల్ నియోజకవర్గం ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలోని కుందన్ పల్లి, ఆర్ జీ కె కాలనీ, దమ్మాయిగూడ లలో ఏర్పాటు చేసిన దుర్గ మాత మండపాలను సందర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శనం చేసుకోవడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే మల్లారెడ్డి మహాచండియాగంలో పాల్గొనడం జరిగింది.మండపల దగ్గర ఏర్పాటు చేసిన అన్న ప్రసాదవితరణ కార్యక్రమంలో పాల్గొని స్వతహాగా భక్తులకు భోజనం వడ్డించడం జరిగింది.

# ఓనమ్ పండుగ ఉత్సవంలో పాల్గొన్న... కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

బీహెచ్ఈఎల్ లోని అన్నపూర్ణ ఆడిటోరియం వేదికగా ఓనమ్ పండుగను పురస్కరించుకుని నాయిర్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఓనమ్ ఉత్సవంలో శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం పాతాళ లోకం నుంచి తన ప్రజలను సందర్శించడానికి వచ్చే పురాణ చక్రవర్తి మహాబలికి స్వాగతం పలుకుతూ వేడుకలు నిర్వహిస్తారని అన్నారు. ఈ పండుగ కేరళ ప్రజల సంస్కృతి, ఐక్యత, దయ, కృతజ్ఞత వంటి విలువలను ప్రతిబింబిస్తుందని అన్నారు. ఓనమ్ పండుగలో ప్రధానమైన చివరి రోజు తిరువోణం నాడు కుటుంబ సభ్యులు అందరూ కలిసి ఓనసాధ్య విందులో పాల్గొంటారని, ఈ పండుగ కేరళ సంస్కృతికి నిదర్శనమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మిరియాల రాఘవ రావు, యువ నాయకులు పృథ్వీ రాజ్, నాయర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఛైర్మెన్ శివ శంకరన్, ప్రెసిడెంట్ మధుసుధన్, జనరల్ సెక్రటరీ వినోద్ కుమార్, నాయర్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




# దుర్గామాత పూజా కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు..



మియా పూర్ డివిజన్ పరిధిలోని దత్తసాయి కాలనీలో శ్రీదేవి శరన్నవరాత్రి మహొత్సవాల సందర్భంలో దుర్గా మాత మండపం ను సందర్శించిన టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్ఛార్జ్ వి. జగదీశ్వర్ గౌడ్ ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యలమంచి ఉదయ్ కిరణ్, మన్నేపల్లి సాంబశివరావు , తాండ్ర రాంచందర్ గౌడ్, రవికుమార్, శంకర్, వెంకట్ రెడ్డి, రాజశేఖర్, బాబు, ప్రవీణ్, శివ, యూత్ సభ్యులు ఉత్సవ కమిటీ సభ్యుల తో కలిసి మియాపూర్ డివిజన్ పరిధిలోని స్థానిక ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

# వైయస్సార్సీపి కార్యకర్తలకు అండగా డిజిటల్ బుక్ ప్రారంభం

**– మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదనరెడ్డి**

శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు: (రిపోర్టర్ మద్దిమడుగు మునిరత్నం)

శ్రీకాళహస్తిలో వైయస్సార్సీపీ కార్యకర్తలకు అండగా డిజిటల్ బుక్ ను శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమం శ్రీకాళహస్తి వైయస్సార్సీపీ కార్యాలయంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఇప్పటివరకు 257 అక్రమ కేసులు బనాయించబడ్డాయి. ముఖ్యంగా దళితులు, బీసీలు, మైనార్టీలపై తీవ్రంగా కేసులు నమోదు చేశారు. ఈ అన్యాయాలన్నింటికీ సమాధానం 2029 లో వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి తిరిగి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన తర్వాత లభిస్తుందన్నారు. మన ప్రభుత్వంలో అన్ని అక్రమ కేసులు పరిష్కారం అవుతాయని, ప్రతి కార్యకర్త, నాయకుడు ఎదుర్కొన్న అన్యాయాన్ని డిజిటల్ బుక్‌లో నమోదు చేయాలన్నారు. క్యూఆర్ కోడ్ ద్వారా ఎవరైనా అన్యాయం జరిగితే, ఇళ్లను కూల్చివేయడం గాని, పొలాలను ఆక్రమించడం గాని జరిగితే అక్కడే సెల్ఫీ తీసి అప్లోడ్ చేయవచ్చన్నారు. భవిష్యత్తులో ఈ డిజిటల్ రికార్డుల ఆధారంగా న్యాయం చేయడం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. అదేవిదంగా దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రస్తుతం జరుగుతున్న అన్యాయాలు, అక్రమాలను పార్టీ కార్యకర్తలు న్యాయ పరంగా ఎదుర్కోవడానికి డిజిటల్ బుక్ ఒక శక్తివంతమైన ఆయుధంలా ఉపయోగపడుతుంది. వర్గ విభేదాలు పక్కన పెట్టి అందరం ఒకే గొంతుతో పోరాడితే ప్రతి సమస్యకు పరిష్కారం దొరుకుతుంది" అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వయ్యాల కృష్ణారెడ్డి, కోగిల సుబ్రహ్మణ్యం, చెవిరెడ్డి మధు రెడ్డి, శివ యాదవ్, పగడాల రాజు, సూరా సురేష్, ఉత్తరాది శరవణ కుమార్, కంఠ ఉదయ్ కుమార్, సిరాజ్ భాష, పటాన్ ఫరీద్, మున్నా రాయల్, డా. శంకర్, పసల కృష్ణయ్య, కొత్తపాటి శ్రీనివాసులు రెడ్డి, వయ్యాల మనోహర్ రెడ్డి, పసల సుమతి, మునిరత్నం రెడ్డి, ముని కృష్ణారెడ్డి, లక్ష్మీపతి రెడ్డి, జయ కృష్ణ రెడ్డి, జీవికి రెడ్డి, ఏర్పేడు శివయ్య తదితరులు పాల్గొన్నారు.




# శ్రీకాళహస్తి ఆలయ నూతన చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్‌కి ఘన సన్మానం



శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు: (రిపోర్టర్ మద్దిమడుగు మునిరత్నం)

శ్రీకాళహస్తిలో శ్రీ కృష్ణదేవరాయ బలిజ, తెలగ, కాపు సంఘం అధ్యక్షులు అయిన ఉప్పు కృష్ణయ్య ఆధ్వర్యంలో నూతనంగా శ్రీకాళహస్తి ఆలయ చైర్మన్ గా ఎంపికైన కొట్టే సాయి ప్రసాద్ కి ఘణంగా సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అతి చిన్న వయసులోనే నిరాడంబర జీవనం గడుపుతూ, పెద్దచిన్న తేడా లేకుండా అందరినీ గౌరవించడం, మహిళలపై అత్యంత గౌరవం కలిగి ఉండడం, దైవభక్తి గలవారిగా గుర్తింపు పొందిన కొట్టే సాయి ప్రసాద్ కి, శ్రీ జ్ఞాన ప్రసూనాంబిక సమేత శ్రీకాళహస్తీశ్వరునికి సేవ చేసే భాగ్యంగా ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ పదవి లభించడం అనేది పూర్వజన్మ సుకృతమని, ఇది పట్టణ ప్రజలకు సంతోషకరమని కొనియాడారు. ఈ అవకాశాన్ని కల్పించిన నారా చంద్రబాబు నాయుడుకి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి మరియు శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు, బలిజ నాయకులు, సంఘ ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రైతు సమస్యలు , బోగోలు ప్రాంత అభివృద్ధిపై అసెంబ్లీ లో మాట్లాడిన కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి



కావలి: గాయత్రి వార్తలు కిషోర్ రిపోర్టర్ దాసరి

బోగోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాలేపాటి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో బోగోలు రైతులు, రైల్వే విశ్రాంత ఉద్యోగులు కలిసి అభినందనలు తెలిపారు.. ఆదివారం ఎమ్మెల్యే ని వారి నివాసంలో కలిసి కావలి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నందుకు ఎమ్మెల్యేను సత్కరించి ధన్యవాదములు తెలిపారు..

# బొజ్జల బృందమ్మ చేతుల మీదుగా సి.ఎం. రిలీఫ్ ఫండ్ పంపిణీ

గాయత్రి వార్తలు:

శ్రీకాళహస్తి పట్టణంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను 18 మంది లబ్ధిదారులకు రూ 11,33,688 ని శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి తల్లి బొజ్జల బృందమ్మ, లబ్దిదారుల ఇళ్ల వద్దకే స్వయంగా వెళ్లి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బొజ్జల బృందమ్మ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి ఎప్పటికప్పుడు నిరుపేదలకు అండగా నిలుస్తోంది. ఈ నిధిని ప్రభుత్వం సకాలంలో అందించడం వల్ల ఎన్నో కుటుంబాలు ఉపశమనం పొందుతున్నాయని, భవిష్యత్తులో కూడా పేద ప్రజలకు అండగా నిలుస్తాము అని తెలిపారు. సాయంఅందుకున్న లబ్ధిదారులువివరాలు:

- తిరుమల ఆచారి (కొండమిట్ట) రూ 30,700
- ఓ. నాగమణి (పోలీస్ క్వార్టర్స్) రూ 50,675
- బి. ఆనందశేఖర్ (శ్రీరామ్‌నగర్ కాలనీ) రూ 43,014
- సయ్యద్ ఇనయ తుళ్ళ (సినిమా స్ట్రీట్) రూ 70,300
- వి. రవీంద్రబాబు (శ్రీరామ్‌నగర్ కాలనీ) రూ 1,24,076
- రత్నకుమారి ( కాలనీ) రూ 41,112
- వంకాయల సిద్దులయ్య (సినిమా స్ట్రీట్) రూ 4,41,395
- పి. మోహన్ రావు (భాస్కర్‌పేట) రూ 45,350
- అరుణ (సినిమా స్ట్రీట్) రూ 40,013
- వి. ముని శేఖర్ (పోలీస్ క్వార్టర్స్) రూ 86,798
- బి. నందిని (టీజీపీ కాలనీ) రూ 46,746
- సి. నవీన్ (టీజీపీ కాలనీ) రూ 40,734
- వి. నిఖిలేశ్వర్ (సినిమా స్ట్రీట్) రూ 29,173
- భారతి దేవి (జయరాం రావు స్ట్రీట్) రూ 62,500
- విమలమ్మ (యం.యం వాడ) రూ 1,15,604
- కె. రాంబాబు (వాటర్‌వర్క్స్ కాలనీ) రూ 82,491
- ఎన్. శ్రీనివాసులు (శ్రీరామ్‌నగర్ కాలనీ) రూ 48,877
- షేక్ మామూలాజన్ (ఇరిగేషన్ క్వార్టర్స్) రూ 1,31,128



ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు విజయ్‌కుమార్, క్లస్టర్ ఇన్‌చార్జులు పేట బాలాజీ, గాదిపాకల గోపీనాథ్, షకీరాలి, అస్మత్, ఖాదర్బాషా, షఫీ, సిఎస్ మస్తాన్, హిమత్, రాంబాబు, బాబు, రామ్మూర్తి, ఢిల్లీబాబు, రాకేష్, వివేక్, వెంకటేష్ చౌదరి, వంకాయల సిద్దులయ్య, సుమతమ్మ, మీర్జా, బాబు రెడ్డి, నెమళ్ళూరు సుబ్రహ్మణ్యం, శివకుమార్, అనూష, సునీత, డివి నారాయణ, దుర్గా, వినయ్, హేమంత్‌కుమార్, గుర్రపు శెట్టి, అనితమ్మ, మురళి, ఎమ్మెస్ రెడ్డి, మల్లీశ్వరమ్మ, గుత్తా విజయ్‌కుమార్ తదితర టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రూప్1 లో ఎంపిక అయిన పిన్నమనేని తాన్యా కు అభినందనల వెల్లువ..

గాయత్రి వార్తలు:



పరిధిలోని ఎస్.ఆర్ .ఎస్టేట్స్ వాస్తవ్యులు పిన్నమనేని శ్రీనివాసరావు జ్యోతి ల పెద్ద కుమార్తె పిన్నమనేని తాన్యా కు తెలంగాణ రాష్ట్ర గ్రూప్ వన్ ఆఫీసర్ గా ఎంపిక అయ్యారు. ఆదివారం రోజు తాన్యా కి ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి. ఎస్. ఆర్. కె. ప్రసాద్ , మిత్రబృందం తరుపున ఎం.ఆర్. కె.చౌదరి, భాషా, దొప్పలపూడి వినోద్ చౌదరి,శ్రీను,సింహాచలం, రాజేష్,శ్రీకాంత్,చిన్న, బాలు,తదితరులు పాల్గొని హృదయ పూర్వక అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేసి , శాలువాతో సత్కరించారు .చిన్నవయస్సులో గ్రూప్ 1కు ఎంపిక అయి ప్రజలకు సేవ చేసే అవకాశం కలగడం అదృష్టం అని. రాబోయే రోజుల్లో మరిన్ని ఉన్నతమైన పదవులు చేపట్టి ప్రజల హృదయాల్లో సుస్థిర స్థానం సంపాదించు కోవాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. అలాగే ఆమె తల్లి దండ్రులు ఇచ్చిన ప్రోత్సాహంను ఈ సందర్భంగా అభినందించారు.

# దుర్గ మాత నవరాత్రి ఉత్సవల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మల్లారెడ్డి

**– చామకూర మల్లారెడ్డి మాజీ మంత్రి, మేడ్చల్ నియోజకవర్గం శాసనసభ్యులు**




గాయత్రి వార్తలు:

దుర్గ మాత నవరాత్రి ఉత్సవల్లో భాగంగా మేడ్చల్ నియోజకవర్గం ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలోని కుందన్ పల్లి, ఆర్ జీ కె కాలనీ, దమ్మాయిగూడ లలో ఏర్పాటు చేసిన దుర్గ మాత మండపాలను సందర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శనం చేసుకోవడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే మల్లారెడ్డి మహాచండియాగంలో పాల్గొనడం జరిగింది.మండపల దగ్గర ఏర్పాటు చేసిన అన్న ప్రసాదవితరణ కార్యక్రమంలో పాల్గొని స్వతహాగా భక్తులకు భోజనం వడ్డించడం జరిగింది.

# ఓనమ్ పండుగ ఉత్సవంలో పాల్గొన్న... కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

గాయత్రి వార్తలు:




బీహెచ్ఈఎల్ లోని అన్నపూర్ణ ఆడిటోరియం వేదికగా ఓనమ్ పండుగను పురస్కరించుకుని నాయిర్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఓనమ్ ఉత్సవంలో శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం పాతాళ లోకం నుంచి తన ప్రజలను సందర్శించడానికి వచ్చే పురాణ చక్రవర్తి మహాబలికి స్వాగతం పలుకుతూ వేడుకలు నిర్వహిస్తారని అన్నారు. ఈ పండుగ కేరళ ప్రజల సంస్కృతి, ఐక్యత, దయ, కృతజ్ఞత వంటి విలువలను ప్రతిబింబిస్తుందని అన్నారు. ఓనమ్ పండుగలో ప్రధానమైన చివరి రోజు తిరువోణం నాడు కుటుంబ సభ్యులు అందరూ కలిసి ఓనసాధ్య విందులో పాల్గొంటారని, ఈ పండుగ కేరళ సంస్కృతికి నిదర్శనమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మిరియాల రాఘవ రావు, యువ నాయకులు పృథ్వీ రాజ్, నాయర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఛైర్మెన్ శివ శంకరన్, ప్రెసిడెంట్ మధుసుధన్, జనరల్ సెక్రటరీ వినోద్ కుమార్, నాయర్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# దుర్గామాత పూజా కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు..

గాయత్రి వార్తలు:



మియా పూర్ డివిజన్ పరిధిలోని దత్తసాయి కాలనీలో శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాల సందర్భంలో దుర్గా మాత మండపం ను సందర్శించిన టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ వి. జగదీశ్వర్ గౌడ్ ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యలమంచి ఉదయ్ కిరణ్, మన్నేపల్లి సాంబశివరావు , తాండ్ర రాంచందర్ గౌడ్, రవికుమార్, శంకర్, వెంకట్ రెడ్డి, రాజశేఖర్, బాబు, ప్రవీణ్, శివ, యూత్ సభ్యులు ఉత్సవ కమిటీ సభ్యుల తో కలిసి మియాపూర్ డివిజన్ పరిధిలోని స్థానిక ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.



# యాక్షన్ పాత్రతో.. బాలీవుడ్‌లోకి!

'లక్కీ భాస్కర్', 'సంక్రాంతికి వస్తున్నాం' చిత్రాలతో వరుస విజయాలందుకుని జోరు మీదుంది మీనాక్షి చౌదరి. ఇప్పుడామె 'ఫోర్స్ 3' సినిమాతో బాలీవుడ్‌లోకి అడుగుపెట్టనున్నట్లు కొన్ని రోజులుగా వార్తలు వస్తున్న సంగతి తెలిసిందే. జాన్ అబ్రహం హీరోగా భవ్ ధూలియా దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రమిది. తాజాగా దీంట్లో మీనాక్షిది యాక్షన్ కోణంలో సాగే పాత్రగా ఉండనుందని.. దీనికోసం తను రానున్న నెలల్లో కొన్ని యాక్షన్ వర్క్ షాప్‌లకు హాజరు కానున్నట్లు తెలిసింది. ప్రస్తుతం పూర్వ నిర్మాణ పనుల్లో ఉన్న ఈ సినిమా నవంబరు నుంచి సెట్స్‌పైకి వెళ్లే అవకాశముందని.. వచ్చే ఏడాది చివర్లో థియేటర్లలోకి రానుందని తెలుస్తోంది. మీనాక్షి ప్రస్తుతం తెలుగులో 'అనగనగా ఒక రాజు' చిత్రంలో నటిస్తోంది. ఇది వచ్చే ఏడాది సంక్రాంతికి రానుంది.

# దేవర 2.. సిద్ధంగా ఉండండి



గతేడాది 'దేవర' చిత్రంతో బాక్సాఫీస్ బరిలో భారీ విజయాన్ని అందుకున్నారు కథానాయకుడు ఎన్టీఆర్. దీనికి కొనసాగింపుగా 'దేవర 2' ఉంటుందని దర్శకుడు కొరటాల శివ ఆ చిత్ర క్లైమాక్స్‌లోనే ప్రకటించినా.. ఈ ప్రాజెక్ట్ కార్యరూపంలోకి వస్తుందా? లేదా? అనే సందేహం గత కొన్ని నెలలుగా కనిపిస్తూనే ఉంది. ఇప్పుడీ అంశంపై చిత్ర బృందం అధికారికంగా స్పష్టత ఇచ్చేసింది. 'దేవర' విడుదలై ఏడాది పూర్తయిన నేపథ్యంలో దీని సీక్వెల్ పోస్టర్‌ను పంచుకుంటూ అభిమానులకు శుభవార్త వినిపించింది. "దేవర.. ప్రపంచం ఎప్పటికీ గుర్తు పెట్టుకునే పేరిది. అతను పంచిన ప్రేమ, తను చూపిన భయం ఎప్పటికీ మర్చిపోరు. 'దేవర 2' కోసం అందరూ సిద్ధంగా ఉండండి" అని చిత్ర నిర్మాణ సంస్థ పోస్ట్ పెట్టింది. ఎన్టీఆర్ ప్రస్తుతం ప్రశాంత్ నీల్‌తో ఓ చిత్రం చేస్తుండగా.. దాని తర్వాత దర్శకులు త్రివిక్రమ్, నెల్సన్ దిలీప్ కుమార్‌లతో సినిమాలు చేయాల్సి ఉంది. ఇప్పుడీ జాబితాలోకి 'దేవర 2' కూడా చేరడంతో.. ఈ మూడింటిలో తొలుత పట్టాలెక్కేది ఏదన్నది ఆసక్తికరంగా మారింది.



# విలనిజాన్ని తిరగరాసే శికంజ మాలిక్

కథానాయకుడు నాని.. దర్శకుడు శ్రీకాంత్ ఓదెల కలయికలో రూపొందుతున్న బహుభాషా చిత్రం 'ది ప్యారడైజ్'. 'దసరా' విజయం తర్వాత వీళ్ల కాంబో నుంచి వస్తున్న రెండో సినిమా ఇది. సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్నారు. మోహన్‌బాబు ఇందులో శికంజ మాలిక్ అనే శక్తిమంతమైన ప్రతినాయకుడిగా అలరించనున్నారు. ఈ విషయాన్ని శనివారం అధికారికంగా ప్రకటిస్తూ చిత్ర బృందం ఆయన పాత్ర లుక్స్‌ను విడుదల చేసింది. వాటిలో ఒకదాంట్లో రెట్రో లుక్‌లో.. మరోదానిలో షర్ట్ లేకుండా మోహన్‌బాబు కనిపించిన తీరు ఆసక్తి రేకెత్తించేలా ఉంది. "ఈ చిత్రంలో మోహన్‌బాబు విలనిజం.. ఆయన స్వాగ్, మ్యానరిజమ్స్, ప్రత్యేకమైన పంచ్ డైలాగ్స్ ఆకట్టుకుంటాయి. ఈ పాత్ర విలనిజాన్ని పూర్తిగా తిరగరాసేలా ఉంటుంది" అని చిత్ర వర్గాలు తెలిపాయి. నాని ఈ సినిమాలో జడల్ అనే రగ్గడ్ పాత్రలో మునుపెన్నడూ చూడని విభిన్నమైన లుక్‌లో కనువిందు చేయనున్నారు. ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉన్న ఈ సినిమా వచ్చే ఏడాది మార్చి 26న థియేటర్లలోకి రానుంది. ఈ చిత్రానికి సంగీతం: అనిరుధ్, ఛాయాగ్రహణం: సీహెచ్ సాయి.

# యానిమేషన్ స్త్రీ

మడాక్ హారర్ కామెడీ యూనివర్స్‌లో భాగంగా 'ఛోటా స్త్రీ' అనే యానిమేషన్ చిత్రం రానుందని బాలీవుడ్ నటి శ్రద్ధా కపూర్ ప్రకటించింది. 'థమ్మా' ట్రైలర్ ఆవిష్కరణలో పాల్గొన్న శ్రద్ధా ఈ యానిమేటెడ్ చిత్రం గురించి కొన్ని ఆసక్తికర సంగతుల్ని పంచుకుంది. "ఈ సినిమా 'స్త్రీ' ఫ్రాంచైజీలో నేను నటించిన పాత్ర ఆధారంగా రూపొందుతోంది. వయసుతో సంబంధం లేకుండా ప్రేక్షకులందర్నీ మెప్పించడానికి ఈ చిత్రం అన్ని థియేటర్లలోనూ అందుబాటులో ఉంటుంది. నేను మడాక్ విశ్వంలో భాగం కావడం అద్భుతంగా అనిపిస్తుంది" అని చెప్పుకొచ్చింది. ఈ యానిమేటెడ్ సినిమా వాస్తవానికి 'స్త్రీ' పాత్ర నేపథ్యానికి సంబంధించిన ప్రశ్నలన్నింటికీ సమాధానం ఇచ్చేలా తెరకెక్కుతోందని...'స్త్రీ 3' విడుదల కావడానికి ఆరు నెలలకు ముందుగా ఇది థియేటర్లలో ప్రేక్షకుల్ని అలరించనుందని చిత్రనిర్మాత దినేశ్ విజన్ పేర్కొన్నారు. 2018లో శ్రద్ధా, రాజ్ కుమార్ రావు జంటగా నటించిన 'స్త్రీ' బ్లాక్‌బస్టర్ హిట్‌ని సొంతం చేసుకుంది. ఈ విజయం తర్వాత మడాక్ ఫిల్మ్స్ ఈ హారర్ కామెడీ యూనివర్స్‌ని ప్రారంభించింది.



# తుంబాడ్ 2 సన్నాహాలు

అత్యాశ మనిషిని ఎలాంటి పరిస్థితికి దిగజారుస్తుందో కళ్లకు కట్టినట్లు చూపించిన చిత్రం 'తుంబాడ్'. అనిల్ బార్వే దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో సోహమ్ షా ప్రధాన పాత్రలో నటించారు. విజయవంతమైన ఈ మైథలాజికల్ హారర్ చిత్రానికి సీక్వెల్ వస్తున్నట్లు ఇప్పటికే ప్రకటించింది చిత్రబృందం. తాజాగా ఈ సినిమా వచ్చే ఏడాదిలో సెట్స్ పైకి వెళ్లనుందని... ఈ సీక్వెల్ కోసం జయంతిలాల్ గడ నిర్మాణ సంస్థ పెన్ స్టూడియోస్‌తో చేతులు కలిపినట్లు తెలిపారు సోహమ్ షా. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "నేను చాలా సంవత్సరాలుగా జయంతిలాల్ గడా రచనలను చూస్తున్నాను. 'తుంబాడ్ 2' గురించి చర్చించడానికి నేను ఆయనను కలిసినప్పుడు కేవలం ఐదు నిమిషాల్లోనే దీనికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చేశారు. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఈ సీక్వెల్‌కు ఆదేశ్ ప్రసాద్ దర్శకత్వం వహించనున్నారు" అని చెప్పుకొచ్చారు.